పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## రోసనూరులో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కుంభాభిషేకం



**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగస్టు 6**

పెళ్లకూరు మండలంలోని రోశనూరు దళితవాడలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం అంగ,రంగ వైభవంగా కుంబాభిషేకం మహోత్సవం నిర్వహించారు. కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ, పార్థసారథి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేద పండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా రోసనూరు టిడిపి నేత దొమ్మరాజు సత్యంరాజు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ,పార్థసారథి దంపతులకు శాలువాలు కప్పి,సన్మానించి,పట్టు వస్త్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎంఆర్ ఫౌండేషన్ శ్రీకాళహస్తి వారిచే ఈశ్వరయ్య కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గుర్తింపు కార్డులు పంపిణీ





**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 6**

ఎస్ ఎం ఆర్ ఫౌండేషన్, శ్రీకాళహస్తి ఎస్ ఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ కుమార్ మోహన్ రావు పాఠశాల సహాయకులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొట్టంబేడు వారిచే మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఈశ్వరయ్య కాలనీ నందు దాదాపుగా 5000 రూపాయలు విలువచేసే పాఠశాలలోని విద్యార్థులకు గుర్తింపు కార్డులను బుధవారం నాడు అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి ఆర్ భువనేశ్వరి మరియు తొట్టంబేడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ బాబు గారు విచ్చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎం ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుమార్ మోహన్ రావు మాట్లాడుతూ వారి తల్లి గారు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్రీకాళహస్తి నందు ఉపాధ్యాయునిగా సేవలందించారు వారి గుర్తుగా ఎస్ ఎన్ ఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉన్నాము దీనిలో భాగంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల కమిటీ అభ్యర్థన మేరకు గ్రామీణ ప్రాంతాల్లో విద్యనభ్యసిస్తున్న ఈ విద్యార్థులకు గుర్తింపు కార్డులు వితరణ చేయడం జరిగినదని కుమార్ మోహన్ రావు గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గౌరవ మండల విద్యాశాఖ అధికారి భువనేశ్వరి మేడం గారు మాట్లాడుతూ సమాజంలో విద్యతోనే అన్ని అవకాశాలను చేజిక్కించుకోగలమని వీటికి క్షేత్రస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్న ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలు అధినేతలకు మరియు సహాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సేవా కార్యక్రమాలను విద్యార్థులు విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం నందు పాఠశాల తొట్టంబేడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ బాబు ఈశ్వరయ్య కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతురాజు, ఉపాధ్యాయులు ముని లక్ష్మి, రాజా రాణి, జ్యోతి దేవి, శిరీష మరియు ఎస్ ఎన్ ఆర్ ఫౌండేషన్ సంస్థ సభ్యులు వెంకయ్య బాబు, మునిశేఖర్ తల్లిదండ్రులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## అరుణోదయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 6**

అరుణోదయా క్లాత్ మార్కెట్ 44వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం పాల్గొన్నారు. మార్కెట్ కు విచ్చేసిన ఎమ్మెల్యే కు మార్కెట్ కమిటీ ప్రతినిధులు, వ్యాపారస్తులు ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రసాదాన్ని స్వీకరించి వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి కీర్తి ప్రతిష్టలు పెంచడంలో దివంగత దొడ్ల రామచంద్రారెడ్డి మరియు ఆర్యవైశ్యుల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. జవహర్ భారతిని స్థాపించి ఎంతోమంది విద్యార్థులకు కావలి పట్టణాన్ని నిలయం చేసిన వ్యక్తి దొడ్ల రామచంద్రారెడ్డి అని, అలాగే 44 ఏళ్ళ క్రితమే వస్త్ర వ్యాపారానికి కాంప్లెక్స్ స్థాపించి, మినీ ముంబైగా పేరు ప్రాఖ్యతలు వైష్యులు తీసుకు రావడం జరిగిందని తెలిపారు. అందరి ఆతరాభిమానాలు చూరగొంటూ వస్త్ర వ్యాపారం ఇలాగే దినదినాభివృద్ధి జరగాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పోతుగంటి అలేఖ్య, బిజెపి నాయకులు కందుకూరి సత్యనారాయణ, సివిసి సత్యం, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులను ఆదుకోండి

### సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**ముత్తుకూరు, (పెన్ పవర్) ఆగస్టు 6**

పరిశ్రమల యజమానులు సహృదయంతో గిరిజనుల కాలనీలను దత్తత తీసుకొని వారి అభివృద్ధికి కృషిచేసి వారిని ఆదుకోవాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ముత్తుకూరు మండల కేంద్రంలోని చేపల మార్కెట్ వద్ద అన్న క్యాంటీన్ భవన ఏర్పాటుకు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన గొల్ల వీధి సమీపంలోని గిరిజనుల కాలనీలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ..... 65 లక్షల రూపాయలతో అన్నా క్యాంటీన్ ను నిర్మిస్తున్నామన్నారు. ముత్తుకూరులో కార్మికులు అధికంగా ఉండటం వలన ఇక్కడ కచ్చితంగా అన్న క్యాంటీన్ అవసరం ఎంతో ఉందన్నారు. సమాజంలో గిరిజనులు వెనుకబడి ఉన్నారని వారి కాలనీలను పరిశ్రమలు దత్తతకు తీసుకొని సి ఆర్ ఎస్ నిధులతో వారి అభ్యున్నతకు తోడ్పడాలని కోరారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముత్తుకూరులోని అన్న క్యాంటీన్ తీసివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకులు లచారెడ్డి, బాబిరెడ్డి, రమేష్ శర్మ, పెల్లూరు అనీల్, అక్కయ్య గారికి ఏడుకొండలు, షఫీ, బిజెపి నాయకులు రవీంద్రారెడ్డి. సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా ఆ రోడ్డు

### చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు






**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 6**

కావలి పట్టణంలోని పాతూరు దొడ్ల వారి వీధి, మున్సిపల్ హై స్కూల్ కు పోయే రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ రోడ్డు కి సైడు డ్రైనేజీ కాలువ పై వేసిన రోడ్డు రెండు చోట్ల గుంట లు ఏర్పడడంతో అటువైపు వచ్చే వాహనదారులు, విద్యార్థులు పాదాచారులు, పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించడం లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఈ ప్రాంతంలో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి అయితే ఈ ప్రాంతంలో రోడ్డుపై గుంట ప్రమాదకరంగా పొంచి ఉంది గత కొన్ని నెలలుగా ఈ గుంట ప్రమాదకరంగా మారింది. ఈ గుంట వలన రాత్రి సమయాల్లో అనేక ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయని స్థానికులు అంటున్నారు. రాత్రి సమయాల్లో ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే కార్లు, ఆటోలు, ద్విచక్ర, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే హడావుడి చేసే అధికారులు ప్రమాదాలకు నిలియంగా ఉన్న ముందస్తు చర్యలు ఏమాత్రం చేపట్టడం లేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అన్నదాత సుఖీభవ కోసం రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి






**నాయుడుపేట, పెన్ పవర్, ఆగస్టు 6**

అన్నదాత సుఖీభవ పథకంలో నగదు జమకాని రైతులు తమ పేర్లను ఆధార్ నంబర్ సీడింగ్ చేసుకోవాలని నాయుడుపేట మండలం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగార్జునసాగర్ తెలియజేశారు. బుధవారం నాయుడుపేట మండలంలోని కాపులూరు కూచివాడ గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.జాయింట్ ఎల్పీఎంలను తొలగించుకుని వ్యవసాయ సహాయకులను కలిసి రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. నాయుడుపేట మండల వ్యవసాయ అధికారి జోగి గణేష్ మాట్లాడుతూ కె ఎన్ ఎం 1688,ఎం టి ఓ 1010 రకాల వరి సాగులో కాండం ఎండు తెగులు ఉధృతంగా ఉందన్నారు. దానిని నివారించేందుకు వాలిడా మైసిన్ పురుగుమందును ఒక లీటరు నీటిలో 2.5 మిల్లీ లీటర్ల ను కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు చెంగల్ రాజు, భావన పలువురు రైతులు పాల్గొన్నారు.

## పి4 సర్వే పై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

**సీతారామపురం పెన్ పవర్ ఆగస్టు 06**

పేదరిక నిర్మూలనలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి4 పథకంలో భాగంగా సీతారామపురం మండలంలో పి4 పై సర్వే వేగవంతం చేయాలని ఎంపీడీవో ఎం. సాయి ప్రసాద్ తెలిపారు. బుధవారం సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లి సచివాలయంను తనిఖీ చేసిన ఆయన పి 4 సర్వే రికార్డులను పరిశీలించారు. అయ్యవారిపల్లి సచివాలయం పరిధిలో 167 మందిని సర్వే చేయాల్సి ఉండగా కేవలం ఇద్దరిని మాత్రమే సర్వే చేశారని సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతారామపురం మండలంలో పి ఫోర్ సర్వే పై అతి తక్కువ సర్వే చేసిన అయ్య వారిపల్లి సచివాలయ సిబ్బంది పి ఫోర్ సర్వే పై నిర్లక్ష్యం చేస్తే సిబ్బందికి చర్యలు తప్పమన్నారు.



## వైజ్ఞానిక ప్రపంచంలో విద్యార్థులు జ్ఞాన సముపార్జనకు ఆసక్తి చూపాలి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




**చిత్తూరు,పెన్ పవర్, ఆగస్టు 06:**

నేటి వైజ్ఞానిక ప్రపంచంలో విద్యార్థులు ్ఞన సముపార్జనకు ఆసక్తి చూపాలనిలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం చిత్తూరు లోని సీతమ్స్ కళాశాలలో నిర్వహించిన నేషనల్ స్పేస్ డే బుధ,గురువారం నిర్వహించే కార్యక్రమాలకు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఏఆర్ ఎల్ డైరెక్టర్ డా.అమిత్ కుమార్ పాత్రా,షార్ జీఎం కృతివాసన్, కళాశాల ప్రిన్సిపల్ వెంకటచలపతి, కళాశాల సెక్రటరీ బద్రీ నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2023వ సంవత్సరంలోచంద్రయాన్ -3ని విజయవంతంగా ప్రయోగించిన సందర్భంగా నేషనల్ స్పేస్ డే కార్యక్రమం జరుపుకుంటున్నామని తెలిపారు. రెండు రోజులు నిర్వహించనున్న ఈకార్యక్రమంలో దాదాపు 2వేల మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. ప్రపంచం సాంకేతికమయం అయిందని, వైజ్ఞానికప్రపంచంలో ఇమడాలంటే విద్యార్థులు తరగతి గదులలో విద్యతో పాటు అదనంగా ్ఞనాన్ని సంపాదించుకోవాలన్నారు. విద్యార్థులు 9 వ తరగతి నుండే అదనంగ్ా్ఞనం సంపాదించుకోవడానికి ఆసక్తి చూపాలన్నారు. అందుకు అవసరమైన సమాచారం పుస్తకాలతో పాటు ఇంటర్నెట్ ద్వారా కూడా తెలుసుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నేషనల్ అటామిక్ రీసెర్చ్ లాబొరేటరీ సహకారంతో విద్యార్థులకు త్వరలో 50 రోజుల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అంతరిక్ష పరిశోధనల గురించి తెలియని అంశాలను తెలుసుకోవడానికి విద్యార్థుల కు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం షార్ జిఎం. కృతివాసన్ మాట్లాడుతూ.. ఇటీవల జిఎస్ఎల్వి-ఎఫ్ 16 ప్రయోగం విజయవంతం అయిందని తెలిపారు ఇస్రో చరిత్రలో ఈ ప్రయోగం ఒక మైలురాయిగా నిలిచిందని తెలిపారు, రాబోయే రోజులలో చంద్రయన్-4 ప్రయోగానికి శ్రీకారం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అనంతరం పలువురు వ్యక్తులు అంతరిక్షం పై మాట్లాడారు. చంద్రయాన్ 1, 2 మరియు 3 లక్ష్యాలు మరియు వాటిని యొక్క విశిష్టత గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో రాకెట్ లాంచింగ్,క్విజ్ ప్రోగ్రామ్ ఉంటుందని, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని విజ్ఞానం సంపాదించు కోవాలన్నారు. క్విజ్ కార్యక్రమాలను, సాంకేతిక కార్యక్రమాల్లోనూ వివిధ సంస్థల్లోని విద్యార్థులు పాల్గొని తమ నమూనాలను ప్రదర్శిస్తున్నారు.ఉన్నత పాఠశాలలు,జూనియర్ కళాశాలలు, యుజి, ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన సుమారు 6వేల మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనాలని భావిస్తున్నారు.

## సకాలంలో మున్సిపల్ దుకాణల అద్దె బకాయిలు చెల్లించాలి

**నాయుడుపేట, పెన్ పవర్, ఆగస్టు 6**

నాయుడుపేట పట్టణంలోని మున్సిపల్ దుకాణల అద్దె బకాయిలను తక్షణమే చెల్లించాలని మున్సిపల్ మేనేజర్ ఎం. ఉరుకుందమ్మ కోరారు. బుధవారం కమీషనర్ ఫజులుల్లా ఆదేశాల మేరకు పట్టణంలోని బకాయి ఉన్న మున్సిపల్ దుకాణాలను ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె దుకాణ లీజుదారులతో బకాయిల చెల్లింపుపై చర్చించారు. ఒక నెల బకాయి ఉంటే తాము ఒత్తిడి తీసుకురామని,నెలల పాటు అద్దె పెండింగ్ ఉంటే ఏలా అని ప్రశ్నించారు.వారం లోపు బకాయి ఉన్న అద్దెలు చెల్లించాలని, లేనిపక్షంలో దుకాణలకు తాళాలు వేస్తామని ఆమె



## వి.ఎస్.యూ పరిశోధన విద్యార్థిని యం. ఎడెలిన జయ హర్షకు డాక్టరేట్





**వెంకటాచలం, (పెన్ పవర్) ఆగస్టు 6**

వెంకటాచలం మండలంలోని విక్రమ సింహపురి యూనివర్సిటీ కళాశాలలో బయోటెక్నాలజీ విభాగానికి చెందిన పరిశోధన విద్యార్థిని యం. ఎడెలిన జయ హర్షకు డాక్టరేట్ ప్రదానం చేయబడింది. నెల్లూరు నగరంలోని ఓల్డ్ మిలిటరీ కాలనీకి చెందిన ఎడెలిన, వి.ఎస్.యూ బయోటెక్నాలజీ విభాగంలో "మార్ఫోమెట్రిక్ అండ్ మాలిక్యులర్ స్టడీస్ ఆఫ్ సెలెక్టెడ్ లుట్జానిడ్స్ కలెక్టెడ్ ఫ్రం ది ఈస్ట్ కోస్ట్ బెల్ట్ ఆఫ్ ఇండియా" అనే అంశంపై సమగ్ర పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధనకు డా. కె.వి.యల్. శ్రీకన్య రావు మార్గదర్శకత్వం వహించారు. తూర్పు తీర ప్రాంతాల్లోని సముద్రజల జీవాలలో ఒక ముఖ్యమైన జాతి అయిన లుట్జానిడ్స్ పై భౌతిక నిర్మాణ విశ్లేషణ మరియు అణు స్థాయి అధ్యయనం చేయడం ద్వారా విలువైన సమాచారాన్ని సమకూర్చారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సీహెచ్. విజయ, పరీక్షల నిర్వహణాధికారి డాక్టర్ మధుమతి, తదితరులు యం. ఎడెలిన జయ హర్షను ప్రత్యేకంగా అభినందించారు.

## తల్లిపాలతో బిడ్డకు పరిపూర్ణ ఆరోగ్యం

**ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ షాన్**



**సీతారాంపురం పెన్ పవర్ ఆగస్ట్ 6**

తల్లిపాలతో శిశువుకు పరిపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ షేక్ షాను అన్నారు. ఆమె బుధవారం సింగారెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. నవజాత శిశువు పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు ఇవ్వడం చాలా శ్రేయస్కరమన్నారు. తల్లిపాలు బిడ్డకు ఇచ్చే తొలి టీకా అని, కనీసం ఆరు నెలల పాటు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. ఆ తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారాన్ని అందించాలన్నారు. తల్లి పాలలో అనేక పోషకాలు బిడ్డకు లభిస్తున్నందున గర్భవతులు బాలింతలు తల్లిపాల ఆవశ్యకతపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలోఎం ఎల్ హెచ్ పి వెంకటేశ్వరరాజు, ఏఎన్ఎం వెంకటరత్నమ్మ, అంగన్వాడి కార్యకర్త పావని, ఆశ వాలంటీర్లు, అంగన్వాడీ ఆయాలు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## గూడూరును జిల్లా చేయాలి

**గూడూరు, పెన్ పవర్, జూలై 6**

గూడూరు పట్టణంలో క్రీడాకారులు, వాకర్స్ ర్యాలీ నిర్వహించి గూడూరును జిల్లా చేయాలని లేదా నెల్లూరు జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ – ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణలు గూడూరును నెల్లూరులో కలుపుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రతిపాదనపై లోకేష్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. గూడూరులో రైల్వే డివిజన్, రెవెన్యూ డివిజన్, నిమ్మకాయల వ్యాపారం, చిల్లకూరు పరిశ్రమలు ఉన్నందున ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేస్తే ప్రయోజనమని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం తిరుపతికి దూరంగా వెళ్లి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గూడూరును నెల్లూరులో కలపడం సౌలభ్యమని లేదా జిల్లా చేయడం మంచిదని కోరారు. ర్యాలీలో పీవీకే శర్మ, సుమన్ రెడ్డి, కోటేశ్వరరావు, మస్తాన్, సాయి, మునీఫ్, శశిధర్, మొబైల్ రాజా, ప్రసాద్, చిన్నారావు, రజనీకాంత్, హగ్గయ్య, సందీప్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.




# మన మిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వం వాట్సాప్ ద్వారా సులభ సేవలు







**శ్రీకాళహస్తి పెన్ పవర్, ప్రతినిధి ఆగస్టు 6**

శ్రీకాళహస్తి పురపాలక సంఘం ప్రజల సౌలభ్యం కోసం ప్రభుత్వం 95523 00000 అనే అధికారిక వాట్సాప్ నంబరేను అందుబాటులో ఉంచింది. ఈ నంబర్కు "హాయ్" అని సందేశం పంపడం ద్వారా సేవలు పొందవచ్చు సేవలను పొందే విధానం–సందేశం పంపండి: అధికారిక నంబరు "హాయ్" అని బెన్స్ చేయండి. సేవను ఎంచుకోండి: సందేశం ఆధారి నాటే బాడ్లో లభ్యమయ్యే ప్రభుత్వ సేవల జాబితా వస్తుంది కావాల్సిన సేవను ఎందుకోండి లేదా వాయిస్ కమాండ్స్ ఉపయోగించండి. ఉదా: "విద్యుత్ బిల్లు చెల్లింపు" వివరాలు అందించండి: ఎందుకున్న సేవకు సంబంధించిన వివరాలను టెక్స్ట్ లేదా వాయిస్ ద్వారా అందించండి. ఉదా: ఆధార్ నెంబర్, మొబైల్ నంబర్. రియల్ టైమ్ అప్డేట్స్ రెన్ఫర్మేషన్ పొందండి: సిస్టమ్ మీ సమాచారాన్ని పరిశీలింది. రియల్ టైమ్ ఆపనేత లేదా కన్ఫర్మేషన్ మెసేజ్ పంపుతుంది చెల్లింపులు: సంబంధిత సేవలకు చెల్లింపు అవసరమైతే, భద్రతతో కూడిన పీమెంట్ రశీమి బావాదేవీర్ సంబందించిన ఈ–ధృవీకరణ పత్రాలు, రశీదులు వాట్సాప్లో డౌన్లోడ్ చేసుకోవచ్చు.

# స్కూల్ విలీనంపై గ్రామస్తులు ఆందోళన






**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,ఆగస్టు 6**

తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి మండలం, వేడం గ్రామంలోని పెద్దమిట్ట కంద్రిక ప్రాథమిక పాఠశాలను మూసివేయడంపై గ్రామస్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 20 మందికి పైగా విద్యార్థులు ఈ పాఠశాలకు వెళ్తున్నారు. పాఠశాలను మూసివేయడం వలన తమ పిల్లలను దూర ప్రాంతాలకు పంపించాల్సి వస్తుందని, ఇది తమకు చాలా కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తూ మండల విద్యాధికారి (ఎంఈఓ) కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలను తిరిగి తెరవాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం పాఠశాల మూసివేయడం వలన విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలను పునఃప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఎంఈఓ భువనేశ్వరికి వినతిపత్రం అందజేసిన వారిలో పాఠశాల ఛైర్మన్, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. పాఠశాలను మూసివేయడానికి గల కారణాలను అధికారులు స్పష్టంగా తెలపలేదని, తమ పిల్లల చదువుకు భంగం కలగకుండా చూడాలని తల్లిదండ్రులు అధికారులను వేడుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. పాఠశాల పునఃప్రారంభం అయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ విషయంలో సానుకూలంగా స్పందిస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే





**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 6**

కావలి పట్టణం 10వ వార్డు కసాయివీధికి చెందిన ముస్లిం మత పెద్ద మౌలానా షేక్ గులాం రసూల్ అనారోగ్యంతో అకాల మరణం చెందారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వారి భౌతిక ఖాయాన్ని దర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో ప్రార్ధనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంతిమ యాత్రలో జనాజా: డోరీ మోశారు. కసాయి వీధిలోని మసీదు వద్ద నుండి వైకుంఠపురంలోని స్మశానం వరకు వెంట వెళ్లి చివరి ఘట్టం పూర్తి అయ్యేవరకు ఉండి గులాం రసూల్ పై తనకున్న ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పిన వ్యక్తి రసూల్ అని, ఆయన లేని లోటు తీర్చలేనిదని తెలిపారు. ఆయన బాటలో అందరూ నడవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# సీనియర్ సంపాదకులు కె.శ్రీనివాస్ కు పౌరసన్మానం

## కె.ఎన్.జయమ్మ స్ఫూర్తి పురస్కారం



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 06**

ఆగస్టు ఎనిమిదో తేదీన శుక్రవారం పలమనేరు లయన్స్ క్లబ్ లో జరిగే సాహిత్య కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ సంపాదకులు, సాహితీవేత్త,సామాజిక సాహిత్య విశ్లేషకులు డాక్టర్ కె.శ్రీనివాస్ కు కె.ఎన్.జయమ్మ స్ఫూర్తి పురస్కారం అందచేస్తామని,ఈ పురస్కారం కింద జ్ఞాపిక,ఇరవై ఐదువేల రూపాయల నగదు అందచేస్తున్నట్లు రచయిత పలమనేరు బాలాజి తెలిపారు. లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పలమనేరు రచయితల సంఘం,శ్రీపురం సీతారామయ్య నాగమణి చారిటబుల్ ట్రస్ట్,బైరెడ్డిపల్లె మహతి ఫౌండేషన్,శివాడి గ్రామసేవా సమితి, తెలుగు సాహిత్య సంస్కృతిక సమితి,జన విజ్ఞానవేదిక, ఎ.పి.ఎన్జీవో అసోసియేషన్, పలమనేరు పరిరక్షణ సమితి,పలమనేరు ప్రకృతి మొదలైన సాహిత్య సంస్థలు,ప్రజా సంఘాలచే సంయుక్తంగా కె.శ్రీనివాస్ కు పౌర సన్మానం చేయనున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు పలమనేరు బాలాజి, కె.ఎన్.నేతాజి తెలిపారు.ఈ కార్యక్రమంలో రచయితలు, కవులు, సాహిత్యాభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.



## తల్లి పాలు ఎంతో శ్రేష్ఠమైనవి సి.డి.పి.ఓ కే సౌజన్య



**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్ ) ఆగస్టు 6**

కావలి రూరల్ మండల పరిధిలోని సర్వాయపాలెం అంగన్వాడి కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు సూపర్వైజర్ ఏ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ కే సౌజన్య పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు తల్లికి మధ్య అనుబంధం ఏర్పడడానికి సహాయ పడుతుందని బిడ్డకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాయన్నారు. తల్లి తమ బిడ్డకు తల్లిపాలే పట్టాలని మానసికంగా సిద్ధపడి ఉండాలని తెలియజేశారు. రొమ్ము క్యాన్సర్ వంటి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఆకుకూరలు, పాలు, పండ్లు, గుడ్లు, విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అంగన్వాడి కార్యకర్తలు హిమబిందు, ఆదిలక్ష్మి, శ్యామల, వసంతకుమారి, మస్తానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ వద్ద విద్యుత్ షాక్‌తో రెండు పాడి ఆవులు మృతి

**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 06**



గంగవరం మండలం లోని మేలుమాయి పంచాయతీ కేంద్రం సమీపంలో బుధవారం ఓ సెల్ టవర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి రెండు పాడిఆవులు మృతి చెందాయి. ఈమేరకు బాధిత మహిళా పాడి రైతు నేత్ర మాట్లాడుతూ..మేలుమాయి గ్రామంలో నుండీ రెండు ఆవులను మేత కోసం పొలాల వైపు తీసుకొని వెళుతుండగా, చేతిలో నుండీ విడిపించుకొని,ఓ సెల్ టవర్ ప్రక్కన ఉన్న గడ్డిని తినేందుకు ఆవులు రెండూ వెళ్లాయి. ఈ క్రమంలో సెల్ టవర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి మహిళ కళ్ళముందే ఆవులు మృతి చెందాయి. మంగళవారం రాత్రి పడిన వర్షానికి టవర్ వద్ద నీరు నిలిచి, ఆ నీటిలో విద్యుత్తు ప్రవహిస్తున్న కారణంగా నే ఆవులు మృతి చెందినట్లు గ్రామస్తులు ఆరోపించారు. ఏది ఏమైనా ఆవుల మృతితో సుమారు రెండు లక్షల రూపాయల వరకూ నష్టం వాటిల్లిందని మహిళా పాడిరైతు బోరుమన్నారు. సెల్ టవర్ వద్ద విద్యుత్ సరఫరా అయ్యేలా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వ్యక్తుల పై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

## తిరుపతి జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ ను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం

**గూడూరు, పెన్ పవర్, జూలై 6**

గూడూరు నియోజకవర్గ శాసనసభ్యుడు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ తిరుపతిలోని జిల్లా అటవీ శాఖ అధికారి (డి ఎఫ్ ఒ) ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలతో పాటు తీరప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి సంబంధించి అటవీశాఖ పరిధిలో వచ్చే అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారి పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెదేపాలో భారీ చేరికలు

**వైసీపీకి చెందిన ఇద్దరు సర్పంచులు,ఒక కాపు నేత టిడిపిలో చేరిక**

**చిమ్మిరిబండ గ్రామ సర్పంచ్ జంపని వీరయ్య తో పాటు 30 కుటుంబాలు చేరిక**

**లక్కవరం సర్పంచ్ అట్లూరి జెస్సి బాబు తో పాటు35 కుటుంబాలు చేరిక**

**నాగరాజుపలికి చెందిన దాసం హనుమంతరావుతో పాటు 20 కుటుంబాలు చేరిక**

**తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఏలూరి**



















**ఇంకొల్లు పెన్ పవర్, ఆగష్టు 06**

గత వైసిపి ప్రభుత్వం ప్రజలను ఆకర్షించడానికి ఇచ్చిన హామీలన్నీ మోసమేనని, చివరికి వైసీపీపై విశ్వాసం ఉంచిన ప్రతి ఒక్కరూ మోసపోయారని పేర్కొన్నారని, ఆ పార్టీ కార్యకర్తల విశ్వాసం సైతం కోల్పోయిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం మార్టూరు మండలంలోని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో వైసీపీ నేతల భారీగా టీడీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే అన్ని ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా వచ్చే అవకాశం లేదన్నారు. గత ఐదేళ్ల వైసిపి విధ్వంస అరాచక దౌర్జన్య పాలనతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారన్నారు. వైసీపీ పాలనలో సొంత గ్రామాలను కూడా అభివృద్ధి చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికార పార్టీ పదవుల్లో ఉన్న నేతలకే ఈ స్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు. శక్తికి మించి కష్టపడిన కార్యకర్తలు, నాయకులను కూడా ఆ పార్టీ పట్టించుకోలేదని విమర్శించారు. టీడీపీ వైపు ఆకర్షితమవుతున్న వైసీపీ నేతలు, పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు గౌరవం ఇస్తామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి, ఎటువంటి లాభాపేక్ష లేకుండా వైసీపీ నేతలు స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నామని, గ్రామాల సర్వతోముఖ అభివృద్ధి తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. పార్టీల వివక్ష లేకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామన్నారు. అభివృద్ధే మా ఏకైక లక్ష్యం అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

చిమ్మిరిబండ :

చిమ్మిరిబండ గ్రామ సర్పంచ్ జంపని వీరయ్యతో పాటు వల్లెపు మణి, కట్టా వీరాంజనేయులు, అంబటి వెంకటరావు, కట్టా శ్రీనివాసరావు, పల్లపు సాంబశివరావు, దుడ్డు జాంబయ్య, దుడ్డు యెహోషువ, కట్టా శ్రీనివాసరావు వెంకయ్య, బత్తుల శ్రీనివాసరావు, పఠాన్ ముక్తార్, షేక్ కరిముల్లా, షేక్ మస్తాన్వలి, దర్శి జయ బాబు, షేక్ హిమాంబసా, దుడ్డు నాగయ్య, షేక్ నాగూర్ భాష, కట్టమూడి శివయ్య, గన్నవరపు బ్రహ్మానందం, అచ్చి ఆంజనేయులు, షేక్ మౌలాలి, గోరంట్ల సాంబయ్య, అచ్చి ఆంజనేయులు, కట్టా వెంకటేశ్వర్లు, ముక్తిపాటి శ్రీనివాసరావు, బత్తుల రమేష్, కొండమూరి గురవయ్య తదితరులు పార్టీలో చేరారు.

**లక్కవరం:** గ్రామ సర్పంచ్ అట్లూరి జెస్సి బాబుతో పాటు వెంకటరాజు, శేషయ్య, మోషే, మరియా బాబు, శ్రీను, ఆత్మ, జకరయ్య, శ్యాంబాబు, మాగయ్య, విజయ్, ఆనందరావు, బాబురావు, రత్నరాజు, రామారావు, శాంసన్, ఏసురత్నం, వెంకటరాజు, పేరయ్య, కమలయ్య, రామ సుబ్బయ్య, గద్దె మరియా బాబులు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

**నాగరాజుపల్లి:** నాగరాజుపల్లికి గ్రామానికి చెందిన వైసిపి మండల సీనియర్ నేత కాపు నాయకుడు దాసం హనుమంతరావుతో పాటు వైసిపి కి చెందిన నాగరాజు పల్లి గ్రామానికి చెందిన: జడ శ్రీను, దాసం శేషయ్య , దాసం సింగయ్య, దాసం ఆంజనేయులు, యమాల శ్రీనివాస్, నాగళ్ళ వెంకట ప్రసన్న, షేక్ మహమ్మద్ బుడే సాహెబ్,తేజ, మిండ కంటి గోపి, జడ ప్రసాదు, దాసమ్ అంజయ్య లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకంలో పెండింగ్‌లో ఉన్న ఖాతాలను పరిష్కరించేందుకు సహకరించండి

**కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ పథకంపై వీఆర్వో వ్యవసాయ సహాయకులకు అవగాహన సదస్సు.**

**పలు సూచనలు సలహాలు ఇచ్చిన తాసిల్దార్ భాగ్యలక్ష్మి.**





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 6**

కొమరోలు మండలంలో అన్నదాత సుఖీభవ పథకం తొలివిడత లో పెండింగ్ లో ఉన్న 406 ఖాతాలను పరిష్కరించేందుకు సహకరించాలని కొమరోలు తాసిల్దార్ జి భాగ్యలక్ష్మి కోరారు. కొమరోలు కార్యాలయ ఆవరణలో బుధవారం వీఆర్వోలు వ్యవసాయ శావీఆర్వోలు, ఉద్యానవన పట్టు శాఖ సహాయకులతో అన్నదాత సుఖీభవ పథకం పై అవగాహన కల్పించేందుకు సమావేశం నిర్వహించారు .ఆ సమావేశానికి అధ్యక్షత వహించిన తాసిల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి తొలివిడతల 406 ఖాతాలు పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. వాటికి ఆధార్ కరెక్షన్, డెత్ ముకేషన్స్ జరగకపోవడంతో అవి పెండింగ్లో పడిపోయాయని ఆమె చెప్పారు .వాటికి సంబంధించిన రైతులు సచివాలయ సర్వీసెస్ ద్వారా ఆగస్టు నెలాఖరులోగా అప్లై చేసుకున్నట్లయితే వాటిని పరిష్కరించి వారిని రెండో విడతకు వారిని అర్హులుగా చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అందువల్ల వ్యవసాయ శాఖ సహాయకులు గ్రామాలలో పర్యటించి పెండింగ్లో ఉన్న రైతులను గుర్తించి ఖాతాల కరెక్షన్ కొరకు సచివాలయం ద్వారా అప్లై చేసుకునే విధంగా రైతులను చైతన్య పరచాలని ఆమె కోరారు. అనంతరం గ్రామ రెవెన్యూ అధికారులు వాటిని పరిశీలించి తమకు నివేదిక అందజేస్తారని, తద్వారా ఖాతాలను పరిశీలించి అర్హులైన రైతులను రెండో విడతకు అర్హులుగా చేసేందుకు అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రాజశ్రీ ,గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ శాఖ సహాయకులు , ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో ఘనంగా ఇమ్రాన్ ప్రతాప్ఘరి పుట్టినరోజు వేడుకలు




**గూడూరు, పెన్ పవర్, జూలై 6**

తిరుపతి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాల గురువం బాబు ఆదేశాల మేరకు గూడూరు పట్టణంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ఘరి పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. నాయకులు మాట్లాడుతూ, ఇమ్రాన్ ప్రతాప్ఘరి కేవలం కవి మాత్రమే కాక, సామాజిక సమస్యలపై గొంతు విప్పి మాట్లాడే నాయకుడు అని పేర్కొన్నారు. మైనార్టీ హక్కుల పరిరక్షణ, యువతకు ప్రేరణ కలిగించే విధంగా ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా మైనారిటీ అధ్యక్షులు నాయకుల ఫయాజ్,గూడూరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గౌస్ బాషా, తిరుపతి జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు పర్వతాల శ్రీనివాసులు గౌడ్, గూడూరు పట్టణ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇబ్రహీం, గూడూరు పట్టణ కాంగ్రెస్ మైనారిటీ ఉపాధ్యక్షుడు ఖలీల్, ఉమర్,యస్దాని,బాబు, ప్రసాద్,స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్..

**ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్**

**గూడూరు, పెన్ పవర్, జూలై 6**

కోట మండలంలోని రుద్రవరం, చంద్రశేఖరపురం గ్రామాల్లో మంగళవారం సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పాల్గొని చంద్రశేఖరపురం గ్రామంలో రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో 85 శాతం అమలు చేశామని తెలిపారు. గూడలి పంచాయతీలో 755 పెన్షన్లు, తల్లికి వందనం కింద 656 మందికి రూ.85.28 లక్షలు, అన్నదాత సుఖీభవ కింద 278 మందికి రూ.19.46 లక్షలు అందించామని పేర్కొన్నారు. వెలుగు డిపార్ట్మెంట్ ద్వారా మహిళా గ్రూపులకు రూ.20 లక్షల చెక్కు పంపిణీ చేశారు. ఊనుగుంటపాళెం ప్రాథమిక పాఠశాల సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే, పాఠశాల మరమ్మత్తుల కోసం జిల్లా కలెక్టర్ ద్వారా నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కోట మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, టీడీపీ నేతలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## పోక్సో కేసులో నిందితుడుకి 20 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.15,000 వేలు జరిమానా విధించిన ఒంగోలు కోర్ట్

**పోక్సో కేసులో నిందితుడు శిక్షింపబడుటలో కీలకంగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్**

**పిల్లలు, మహిళలపై లైంగిక దాడులకు పాల్పడేవారిని చట్టం నుండి తప్పించుకునే వీలు లేదు జిల్లా ఎస్పీ**

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 6**

గిద్దలూరు మండలానికి చెందిన ఒక మైనర్ బాలిక కడప జిల్లా కలసపాడు గ్రామంలోని ఓ పాఠశాలలో 10వ తరగతి వరకు చదువు కున్న మైనర్ బాలికను అదే పాఠశాలలో పనిచేసే కంప్యూటర్ ఉపాధ్యాయులు కడప జిల్లా, కలసపాడు మండలం, ఎగువరామపురం గ్రామానికి చెందిన బొమ్ము పెద్ద వీరయ్య అనే వ్యక్తి ఏడవ తరగతి నుంచే వేధించేవాడు. 10వ తరగతికి పరీక్షలకు ముందు ల్యాబ్‌లో అసభ్యంగా ప్రవర్తించడంతో బాలిక తన తల్లికి చెప్పింది. ఆమె స్కూల్ ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినా వేధింపులు ఆగలేదు. బాలిక ఇంటర్ చదవడానికి తిరుపతికి వెళ్లిన తర్వాత, 2018 దసరా సెలవుల్లో గిద్దలూరు మండలంలోని తన ఇంటికి వచ్చిన సమయంలో వీరయ్య తన యొక్క నగ్న ఫోటోలతో సోషల్ మీడియాలో పెడతానని బెదిరించి డబ్బు, బంగారం డిమాండ్ చేశాడు. బాధితురాలు డబ్బులు, బంగారం తీసుకొని వెళ్లి ఫొటోస్ గురించి అడుగగా అవి మరొక ప్రదేశంలో ఉన్నవీ తీసివేయిస్తాను రమ్మని బండి ఎక్కించుకొని, బాలికను బలవంతంగా తెలంగాణ రాష్ట్రంలోని కాచిగూడకు తీసుకెళ్లి లాడ్జీలో శారీరకంగా కలిశాడు. తర్వాత అక్కడే ఓ ఇంటిని అద్దెకు తీసుకుని శారీరకంగా కలిసినట్లు ఈ ఘటనపై బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో గిద్దలూరు పోలీసులు కేసు నమోదు చేసి, అప్పటి మార్కాపురం డీఎస్పీ జి.నాగేశ్వర రెడ్డి, దర్శి డిఎస్పీ కె.ప్రకాష్ రావు ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. అనంతరం పోలీసులు సమయానుసారం సాక్షులను కోర్ట్ నందు హాజరు పరుచగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో ప్రత్యేక పోక్సో మానిటరింగ్ టీం ద్వారా సమర్థవంతంగా ట్రయల్ నడిపి సరైన సాక్షాదారాలతో నిందితుడుపై పలు సెక్షన్ ల క్రింద నేర నిరూపణ చెయ్యడంతో ఆగస్టు 6న ఒంగోలులోని పొక్సో కోర్ట్ జడ్జి కె.శైలజ నిందితుడుకి 20 సంవత్సరాలు జైలు శిక్ష , రూ.15,000/- జరిమానా విధించారు. అదే విధంగా భాదితురాలకి 2 లక్షల పరిహారం అందేలా చూడాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థను కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ మాట్లాడుతూ, లైంగిక వేధింపులు , అత్యాచారాలకు పాల్పడే వ్యక్తులకు ఇటువంటి తీర్పులు గుణపాఠంగా నిలవాలని. మహిళలు మైనర్ బాలబాలికలపై అఘాయిత్యాలు జరగకుండా నివారించేందుకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు , కళాశాలల్లో గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, పోక్సో చట్టాలపై అవగాహన, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు, మహిళలపై జరిగే నేరాలు , వాటిపై ఉన్న చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. బాలికలు ధైర్యంగా ఉండాలని ఏదైనా సమస్య వచ్చిన తల్లిదండ్రులకు చెప్పాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు. చిన్న పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారు ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టం నుండి తప్పించుకోలేరన్నారు. ఇందుకోసం కోర్టులో ట్రయల్‌ను పకడ్బందీగా మానిటరింగ్ చేస్తూ, నిందితులకు కఠిన శిక్షలు పడేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడటంలో కృషిచేసిన అప్పటి మార్కాపురం డిఎస్పీ జి.నాగేశ్వర రెడ్డి, దర్శి డిఎస్పీ కె.ప్రకాష్ రావు, ప్రస్తుతం డిఎస్పీ నాగరాజు, గిద్దలూరు సిఐ కె.మల్లికార్జున, ప్రస్తుతం గిద్దలూరు సీఐ సురేష్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు, గిద్దలూరు హెడ్ కానిస్టేబుల్ వెంకటరావు, కోర్ట్ లైజన్ ఏ ఎస్ఐ ఈ వి స్వామి, కానిస్టేబుల్ .యల్లమంద లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.




## ఉచిత కంటి శుక్రముల వైద్య శిబిరం






**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు 6**

జాతీయ అందత్వ నివారణ సంస్థ, శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, వాసవి క్లబ్ మార్కాపురం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఉచిత కంటి శుక్లముల వైద్య శిబిరం నిర్వహించారు. జోన్ చైర్ పర్సన్ కందూరి రవికుమార్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. మార్కాపురం పరిసర గ్రామాల నుండి దాదాపు 215 మంది రోగులకు కంటి పరీక్షలు చేశారు. అందులో 96 మందికి శుక్లం ఆపరేషన్ (ఐ. ఓ .ఎల్) అవసరమని శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది నిర్ధారించారు. వీరందరికీ ఉచితంగా బస్సు సదుపాయం, ఆపరేషన్లు, మందులు, కంటి అద్దాలు భోజన వసతి సదుపాయాలు ఉచితంగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగూరి వెంకటేశ్వర్లు, గుర్రం రామారావు, గాజులపల్లి ఆంజనేయ ప్రసాద్, గార్లపాటి రామకృష్ణ ,పాదర్తి హరికృష్ణ, దోగిపర్తి బాబు, ఎస్ చలపతిరావు ఎంపీహెచ్ఈఓ,ఏ. గురుస్వామి ఆప్తాలమిక్ ఆఫీసర్, సువర్ణ స్టాఫ్ నర్స్, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది డి.రాంబాబు ఏ. రవికాంత్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## మొక్కలు మన ప్రాణాధారం



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 06**

మొక్కలను రక్షించడం ద్వారా అవి మనల్ని రక్షిస్తాయని మై భారత్ ప్రకాశం జిల్లా యువజన అధికారి మహేంద్ర రెడ్డి అన్నారు. ఏక్ పెడ్ మా కా నామ్ అమ్మ కోసం ఒక మొక్క నాటడం కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని మంగమ్మ డిగ్రీ కళాశాలలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో పలు రకాల మొక్కలను నాటడం జరిగింది. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మహేంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశంలోని ప్రతి ఒక్కరూ తమ అమ్మ పేరు మీద ఒక మొక్కను నాటాలని ఆ మొక్కను సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటును అందించిన వారు అవుతారని ఆయన తెలిపారు. మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణ కాక మానవ జీవనావళికి తోడ్పాటుగా ఉంటుందని స్పష్టం చేశారు. మొక్కలను మనం రక్షించడం ద్వారా అవి మనల్ని రక్షిస్తాయని ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద గ్రామాల్లో నగరాల్లో మొక్కలను పెంచాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో రాంబాబు రావు, ప్రిన్సిపల్ రంగారావు, ఫస్ట్ బోర్డు సభ్యులు సత్యనారాయణ , అకాడమిక్ ఆర్గనైజర్ సిద్ధాంబి , అధ్యాపకులు భాస్కరరావు, నరసింహులు, సాజిద్, మై భారత్ వాలంటీర్లు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కె.అగ్రహారం, పెద్దగోగులపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### వ్యవసాయ అధికారి పి.మధుబాబు





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 6**

మండలంలోని కె. అగ్రహారం మరియు పెదగోగులపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. మధుబాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి కొత్తగా నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతించిందని, రైతులు దగ్గరలోని రైతు సేవా కేంద్రాలలో సంప్రదించ వలెనని అన్నారు ప్రతి రైతు పంట వేసిన తర్వాత ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని, క్రాఫ్ ఇన్సూరెన్స్ ( ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన) పథకం లో ఆరు పంటలకు మన జిల్లాలో నోటిఫైడ్ క్రాప్స్ కింద ఇచ్చారు. కంది, సజ్జ, మినుము, వరి, ఎర్ర మిరప, పంటలకు నోటిఫైడ్ క్రాప్స్ కు ప్రీమియం కట్టుకోవచ్చని తెలిపారు. రైతు కట్టవలసిన ప్రీమియం ఈ 5 పంటలకి ఆగష్టు 14 వరకు అవకాశం ఉందని తెలిపారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకానికి అర్హత పొందాలంటే ప్రతి రైతు ఆధార్ భూమికి అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. శ్రీనివాసులు, వ్యవసాయ సహాయకులు వి. హరీష్ , షేక్ జిలాని బేగం ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రైతు భరోసాతో కుటుంభంలో వెల్లి విరిసిన ఆనందం

**ఉలవపాడు, పెన్ పవర్, ఆగష్టు 06**

మండలంలోని వీరేపల్లి గ్రామ పంచాయితీలో తూర్పు ఎస్.టీ కాలనీకి చెందిన పోట్లూరు పెద వెంకయ్యకు రైతు భరోసా డబ్బులు పడటంపై ఆ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని స్థానిక టీడీపీ నాయకులు తెలిపారు. ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామ తూర్పు ఎస్టీ కాలనీలో పోట్లూరు పెద వెంకయ్య గత ప్రభుత్వంలో రైతు భరోసా డబ్బులు కోసం తిరిగినా ఫలితం లేకుండా పోయిందని, కూటమి ప్రభుత్వం వచ్చాక కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు అన్నదాత సుఖీభవ నగదు అతని ఖాతాలో జమ అవడంతో ఆ పేద కుటుంబం చాలా సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుకు ఆ కుటుంబం కృతజ్ఞతలు తెలుపుతున్నారని గ్రామ టిడిపి నాయకులు కాకర్లపూడి ఆదినారాయణ రాజు, దోనెంపూడి నరసింహారావు తదితరులు తెలియజేశారు.



# రాష్ట్రంలో రాక్షస పాలన











**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్ట్ 6**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాక్షస పాలన చేస్తుందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిచంద్రశేఖర్ ధ్వజమెత్తారు. చంద్రబాబు అంటే మోసం, అబద్ధం, అవినీతి. ఆయన ఇచ్చిన హామీలు అన్నీ దుమ్ము దులిపిన వాగ్దానాలు. ఇలాంటి నాయకుడికి మళ్లీ అవకాశం ఇచ్చే రోజు ప్రజల దురదృష్ట దినం అవుతుంది అని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. బుధవారం పుల్లలచెరువు మండల కేంద్రంలో రైస్ మిల్ లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై నిర్వహించిన బాబు ష్యూరిటీ %--% మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అలివికాని హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన తరువాత ఆ హామీలను అటకెక్కించటం చంద్రబాబు నాయుడుకు అనాదిగా వస్తున్న ఆచారం అని అన్నారు. కూటమి ప్రభుత్వం మోసం చేసి గెలిచిన తర్వాత రాష్ట్రంలో అక్రమాలు, అన్యాయాలు, అఘాయిత్యాలు అరెస్టులు పాలన చేస్తుందన్నారు. 25 లక్షల మంది పేద ప్రజలకు పక్కా గృహాలు కట్టించిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని అన్నారు. తల్లికి వందనం అంటూ అర్హులైన తల్లులకు పథకాలు ఇవ్వకుండా పంగనామాలు పెట్టారన్నారు. దీపం పథకంలో సంవత్సరానికి మూడు సిలిండర్లు ఇస్తామని చెప్తే ఆ దీపం వెలగకుండానే ఆరిపోయిందని ఎద్దేవా చేశారు. పథకాలు పేరుతో అప్పులు, హామీలు పేరుతో అప్పులు, అమరావతి పేరుతో అప్పులు మీద అప్పులు చేయడం, అప్పులకు వడ్డీలు కట్టడానికి మళ్ళీ అప్పులు చేయడం తెచ్చిన డబ్బు ఎక్కడ అంటే సమాదానం చెప్పకుండా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా 100శాతం సంక్షేమ పథకాలు అమలు చేసిన గత ప్రభుత్వం కంటే ఒక్క సంక్షేమ పథకం అమలు చేయకుండా 52శాతం పైగా అప్పులు చేసి ఆడబ్బు ఏంచేస్తున్నారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని నిలదీశారు. మరో నాయకులు పిఠాపురం పీఠాధిపతైన పవన్ తన సొంత జిల్లాలో మహిళకు అన్యాయం జరిగితే మాట్లాడరు కానీ పక్క రాష్ట్రాల్లో ఊకదంపుడు ఉపన్యాసాలు. ఇస్తున్నారన్నారు. ఆయన జిల్లా లో ఆడపిల్లకు అన్యాయం జరిగితే మాట మాత్రం మాట్లాడలేదని ఎవరైనా ప్రశ్నిస్తే తోలు తీస్తా, నారతీస్తా అంటారని అన్నారు. తమ జీవితాంతం వైఎస్ జగనన్నతోనే తమ పయనం ఉంటుందని నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పొదిలి పర్యటనలో టీడీపీ వాళ్ళ తప్పులు చేస్తే దాచి పెట్టి అమాయకులను జైల్లో పెట్టారన్నారు. గుడివాడలో బీసీ మహిళా జడ్పీ చైర్ పర్సన్ పై దాడి చేస్తే మహిళా హోంమంత్రి అయి బాదితురాలి పైనే కేసులు పెట్టించడం సిగ్గుచేటన్నారు. కూటమి ప్రభుత్వం ఈవీఎంల ద్వారా అధికారంలోకి వచ్చారని ప్రజల హృదయాల్లో మాత్రం జగనన్నే ఉన్నారని అందుకే టీడీపీ కి భయం పట్టుకుని అధికారులను అడ్డుపెట్టి మన జనాలు రాకుండా అడ్డుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని స్పష్టంచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ధైర్యంగా పోటీ చేసి మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో 8కి 8అసెంబ్లీ స్థానాలు వైఎస్సార్ సీపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. 2014లో బాబు మోసాలు చూశామని, 2024లో కూడా బాబు మోసగాడని నిరూపణ అయ్యిందన్నారు. పవన్ కళ్యాణ్ మార్కాపురంలో నిర్వహించిన సభలో 15 ఏళ్ళు కూటమి ప్రభుత్వంలో ఉంటామని చెప్పడమే జగనన్న అంటే వాళ్ళకు పట్టుకున్న భయాన్ని స్పష్టం చేస్తుందన్నారు. జగనన్నకు వస్తున్న ఆదరణ చూసి ఈవీఎంల ద్వారా అధికారంలోకి వచ్చిన కూటమికి ధడపట్టుకుందని చెప్పారు. మద్యం, ఇసుక, గ్రావెల్, రేషన్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయని చెప్పారు. ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించాలని కూటమి నేతలకు హితవ పలికారు. క్యూఆర్ కోడ్ ను ప్రతి ఇంటికి చేర్చి చంద్రబాబు ఇచ్చిన హామీలు చేసిన మోసాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్ళి ఎండగట్టాలని, పిలుపునిచ్చారు. తాను రాజకీయాల్లో ఉన్నంత కాలం జగనన్నతోనే ఉంటానని స్పష్టం చేశారు. చంద్రబాబు పేరు చెప్తే వెన్నుపోటు, మోసాలు, దుర్మార్గాలు గుర్తుకు వస్తాయని చెప్పారు. ఆనాటి రాజన్నను ఈనాటి జగనన్న పేరు చెప్తే ఫీజు రీఎంర్స్ మెంట్, ఆరోగ్య శ్రీలు, 108లు, 104లు, అమ్మవడి, దేశంలోనే ఎక్కడా లేని విధంగా గ్రామస్వరాజ్యం లో బాగంగా గ్రామగ్రామాన సచివాలయాలు గుర్తుకు వస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే రెడ్ బుక్ రాజ్యాంగం అరాచరికపాలనను గుర్తుకు తెస్తుందని మండి పడ్డారు. చంద్రబాబు మోసాలు గురించి చెప్పాలన్నా రాజన్న, జగనన్న సంక్షేమం అభివద్ధి కార్యక్రమాలు గురించి చెప్పాలన్నా ఒకరోజు సరిపోదని అన్నారు. కార్యక్రమంలో గిరిజనులు సాంప్రదాయ నృత్యాలతో ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు వైసీపీ మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు, జడ్పిటిసి వాగ్గే నాయక్, వైసీపీ రాష్ట్ర పంచాయతీ వింగ్ సెక్రటరీ భూమిరెడ్డి సుబ్బారెడ్డి, వైసీపీ ప్రకాశం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొర్లకుంట జానకి రఘు, పుల్లలచెరువు మండల ఉపాధ్యక్షులు లింగంగుంట్ల రాములు, చాపలమడుగు సర్పంచ్ సత్తిరెడ్డి, నాయుడుపాలెం సర్పంచ్ కోటిరెడ్డి,సర్పంచ్ రమణారెడ్డి, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, ఉడుముల శ్రీనివాస్ రెడ్డి,కంచర్ల దినేష్, గద్దం సుబ్బయ్య,లక్ష్మనాయక్,కంచర్ల కొండలు,ఐదు నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీలో రగులుకున్న చిచ్చు

### పార్టీ సమావేశం లోనే బయటపడ్డ విభేదాలు



**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్ట్**

పుల్లల చెరువు మండల వైసీపీ లో వర్గాపోరు బహిర్గతమైంది. పుల్లల చెరువు మండలంలో వైసీపీ వర్గ పోరు బయటపడింది. ఇక్కడ రెండు వర్గాలు ఉన్న విషయాన్ని గతంలో కొందరు సోషల్ మీడియాలో ద్వారా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకోకపోవడంతో పోరు తారస్థాయికి చేరి ఒకరి పై ఒకరు దూషించుకునే స్థాయికి వెళ్లింది. మండల కేంద్రంలో బుధవారం జరిగిన బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం వేదికగా వైసీపీ లో దాగి ఉన్న వర్గ పోరు బట్టభయలైంది. రైస్ మిల్లు ప్రాంగణంలో రెండు వర్గాలుగా నేతలు విడిపోయి ఒకరిపై ఒకరు ఘాటు విమర్శలు చేసుకుంటూ, వేదికను క్షణాల్లో గందరగోళంగా మార్చేశారు. ఒక్కరికొకరు మాటల దాడులు జరిపిన తీరు చూసి కార్యకర్తలు షాక్‌కు గురయ్యారు. మైక్ పట్టుకున్న కొందరు నేతలు కొందరిని స్టేజి మీదకు పిలవలేదని ఒక వర్గం ఎమ్మెల్యే ముందు తీవ్ర ఆరోపణలు గుప్పించగా, మరికొందరు వారిని నిలదీయడానికి సిద్ధమయ్యారు. సీనియర్ నాయకునిగా గతంలో మంత్రి సురేష్ వద్ద పెత్తనం చలాయించిన ఒక నాయకుడు తనకు తగిన గౌరవం దక్కలేదని మీటింగ్ తదనంతరం నిప్పులు చెరుగుతూ తన భార్యతో కలిసి వెళ్ళిపోయిన ఘటన మండలంలో చర్చనీయాంశంగా మారింది. అతని వర్గం వారు అధ్యక్ష వహించిన నాయకుల పై పరుష పదజాలంతో దూషించి ఆగ్రహం వ్యక్తం చేశారు. మా పై మా నాయకుడు పై చిన్న చూపు చూస్తే ఊరుకునేదే లేదంటూ హెచ్చరించారు. బాబు షూరిటీ%---%మోసం గ్యారంటీ అనే ప్రభుత్వం వ్యతిరేక కార్యక్రమం, వైసీపీకి ప్రజల ముందున్న తమ బలం చూపించడానికి వేదిక కావాలి. కానీ ఈ సంఘటన వర్గ పోరుతో సభ ప్రాగణం దెబ్బతింది. భవిష్యత్ ప్రభావం స్థానిక స్థాయిలో విభేదాలు చెలరేగితే, అది జిల్లా నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం వరకు వెళ్తుంది. సమీకరణలు సరిగా లేకపోతే ఎన్నికల సమయంలో ఆర్గనైజేషన్ లోపాలు తప్పవనీ రాజకీయ విశ్లేసుకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒక వర్గం మరో వర్గాన్ని వేదికపైకి పిలవలేదని చేసిన ఆరోపణలు, అక్కడి నాయకత్వంలోని గౌరవం, పదవీ కేటాయింపులపై ఉన్న అసంతృప్తిని సూచిస్తున్నాయి. ప్రజలలో పార్టీపై ఉన్న నమ్మకం దెబ్బతినే ప్రమాదం కూడా ఉంది ఈ ఘర్షణతో వైసీపీలో ఇప్పటివరకు దాగివున్న విభేదాలు బట్టబయలయ్యాయని కార్యకర్తలే గుసగుసలాడుకుంటున్నారు. ఇలా అయితే స్థానికసంస్థ ఎన్నికలో వైసీపీ పార్టీ గెలవటం కష్టమేనని కొందరు అభిప్రాయం వ్యక్తం పరుస్తున్నారు. మరోవైపు సభకు ప్రజలు కూడా పెద్దగా హాజరు కాకపోవటంతో కొద్ది సేపట్లోనే ఎమ్మెల్యే చంద్రశేఖర్ ప్రసంగం ముగించటం విశేషం.

## పుట్టిన బిడ్డకు తల్లి పాలు అమృతం..

### ఐసీడీఎస్ సూపర్ వైజర్ కృపావరం



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 6**

మండలంలోని పెద్ద రాజుపాలెం అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లి పాల వారోత్సవాలు వెలిగండ్ల ఐసీడీఎస్ సిడిపిఓ ఆదేశాల మేరకు సూపర్ వైజర్ కృపావరం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్య క్రమం ముఖ్యఉద్దేశమని బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు తాగించకూడదని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోనే తల్లియొక్క పసుపు రంగు చిక్కటి పాలు అమృతం లాంటివని ఆమె పేర్కొన్నారు. వీటి ద్వారా బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడు కూడా పోషణను ఇస్తుందన్నారు. తల్లి పాలలో వున్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లో వుండవని స్పష్టం చేశారు. మరి ముఖ్యంగా తల్లిపాలు శిశు వును న్యుమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమా దకరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆమె తెలిపారు. తల్లి తీసుకోవలసిన పోషకాహారం ఆరోగ్య పరీక్షలు జాగ్రత్తలను వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగష్టు 6**

అంగన్వాడీ ఖాళీల భర్తీకి ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని కందుకూరు ఐసీడీఎస్ సీడీపీఓ మాధవిలత బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ బడేవారిపాలెం-1ఎస్ సీ ,పోకూరు -2 బిసీ -డి,రామచంద్రాపురం జనరల్ కు కేటాయించిన పోస్టులు ఖాళీలు ఉన్నాయన్నారు ఆసక్తి గల వారు ఈనెల 26 సాయంత్రం లోపు అర్హత కలిగిన అభ్యర్థులు సీడీపీఓ ఐ. సి. డి. స్ కందుకూరు ప్రాజెక్ట్ లో దరఖాస్తు చేసుకోవాలిని తెలియజేశారు.

# పట్టణ సైదులు బాబు సేవలు భేష్

### బిజెపి మైనార్టీ మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ షబానా

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగష్టు 6**




పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ సైదులు బాబు సేవలు భేష్ అని భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ షేక్ షబానా అన్నారు. బుధవారం స్థానిక పట్టణం పోలీస్ స్టేషన్ లో ఎస్సై సైదులు బాబు సేవలను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా షబానా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నాయకత్వంలో అధికారులు నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు. అనేక సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలను గౌరవిస్తూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి స్టేషన్ నుంచి తిరిగి పంపించడం అభినందనీయమని అన్నారు. అటువంటి మంచి అధికారి సైదులు బాబును సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మహిళల పట్ల చూపించే గౌరవం, మహిళల సమస్యలను పరిష్కరిస్తూ మహిళలకు భద్రత పట్ల భరోసాను కల్పించే వ్యక్తి ఎస్సై అని తెలిపారు. గతంలో పోలీస్ స్టేషన్ కి పలుమార్లు పలు సమస్యలపై వచ్చినప్పటికీ మహిళలకు సరైన గౌరవం అందలేదని అన్నారు. ప్రస్తుతం పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సైదులు బాబు సేవలను మంచితనాన్ని అభినందించవచ్చని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.